ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 16.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

2. కొత్త కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను వచ్చే నెల మొదటి వారంలోగా భక్తులకు అందుబాటులోకి తెస్తామని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు.

3. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి ఒక బలమైన వేదిక అని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.

4. ఈ రోజు డెంగ్యూ నివారణా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

--------------------------

**SPECIAL REVISION**

తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు . హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో ఈ ప్రక్రియ జరుగుతోందని ఆయన తెలిపారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ వచ్చి వెరిఫికేషన్ నిర్వహిస్తారని తెలిపారు.

**HYD – PTC**

--------------------------------

**RAILWAY STATIONS:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో హైదరాబాద్ లోని రైల్వే స్టేషన్లను ఆధునీకరించి, విమానాశ్రయ తరహా వసతులు కల్పిస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వంద శాతం పనులు పూర్తి చేసుకున్న కొత్త కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను వచ్చే నెల మొదటి వారంలోగా అందుబాటులోకి తెస్తామని అన్నారు. హైదరాబాద్ పాతబస్తీలోని మలక్‌పేట్, ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను మంత్రి ఈరోజు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన... సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను 720 కోట్ల రూపాయలతో, నాంపల్లి రైల్వే స్టేషన్ ను 350 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

**Ptc - Hyd**

-----------------------------

**సీతక్క**

మహిళల ఆర్థిక స్వావలంబనకు 'స్త్రీనిధి' ఒక బలమైన వేదిక అని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొనియాడారు. హైదరాబాద్, ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన స్త్రీనిధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.

**పిటిసి - హైదరాబాద్**

------------------------

**Govt hospitals- Jupalli**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు చికిత్స నిమిత్తం ప్రైవేట్

ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ వైద్యశాలల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిని మంత్రి ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పిటిసి - నాగర్ కర్నూల్**

---------------------------

**MANGO FEST**

మామిడి జన్యు సంరక్షణలోను, అధిక ఫల సాయం పరిశోధనల్లో సంగారెడ్డి మామిడి ఫల పరిశోధన కేంద్రం విస్తృతమైన సేవలు అందిస్తోందని వ్యవసాయ సంఘాల కార్యదర్శి నాగిరెడ్డి అన్నారు. పరిశోధన కేంద్రం లో మామిడి రకాలు, వివిధ రకాల మొక్కలు, పరిశోధన కేంద్రం చేస్తున్న వివిధ పండ్ల మొక్కల మేళా ను నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ భగవాన్ మాట్లాడుతూ......

**బైట్ - రిజిస్ట్రార్ భగవాన్**

మామిడి మేళాలో 300కు పైగా మామిడి రకాలను, మొక్కలను మేళాలో ఉంచారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఫల పరిశోధన కేంద్రం ముఖ్యులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కే మౌనిక, ఉపకులపతి రాజిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

**SANGAREDDY - PTC**

-------------------------------------

**సరస్వతి పుష్కరాలు**

కాళేశ్వరంలో ఈనెల 21 వ తేదీన ప్రారంభం కానున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్టు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లు తెలిపారు. ఈ పుష్కరాలకు హాజరయ్యేవారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లను చేపడుతున్నట్లు వారు తెలిపారు.

**పీఎస్**

----------------------------

**సంగారెడ్డి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణా రాష్ట్ర మానవహక్కుల కమిషన్ తొలి ఛైర్మన్, జస్టిస్ జి. చంద్రయ్య ఈరోజు హైదరాబాద్ లో అనారోగ్యంతో మరణించారు. ఆయన మృతికి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

**పిటిసి - సంగారెడ్డి**

-----------------------

## NAXALS-CHEQUES

పోలీసులు ఎదుట ఇటీవల లొంగిపోయిన మావోయిస్టు పార్టీకి చెందిన 10 మందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంజూరైన సహాయాన్ని ఈరోజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అందజేశారు.

**పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం**

------------------------

## Baswapur LAND

యాదాద్రి భువనగిరి జిల్లాలో బస్వాపురం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు తక్షణమే ఆర్&ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేయాలని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును ఈ రోజు ఆయన కలిశారు.

**పీటీసీ - యాదాద్రి భువనగిరి**

------------------------------

## DENGUE.....

దేశంలో ఈరోజు జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. దోమల వ్యాప్తిని నివారించేలక్ష్యంతో... నిల్వ ఉన్న నీటిని తొలగించడం, నీటి నిల్వ ట్యాంకులను సరిగ్గా నిర్వహించడం వంటి సాధారణ నియంత్రణ వ్యూహాలను ప్రోత్సహించడానికి ఈ రోజును పాటిస్తారు.

నాగర్‌కర్నూల్ జిల్లా, పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో సంఘటితంగా డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు..

**పిటిసి - నాగర్ కర్నూల్**

---------------------------

**డెంగ్యూ యాడ్....**

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా, రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తంగళ్ళపల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత మాట్లాడుతూ....

**(సౌండ్ బైట్ డాక్టర్ రజిత)**

హైదరాబాద్‌లో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో 'Unite. Act. Eliminate.' అనే థీమ్‌తో విస్తృత అవగాహన ర్యాలీ చేపట్టారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

సంగారెడ్డిలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు ఇంటి పరిసరాలలో నీటి నిలువ ఉండకుండా చూడాలన్నారు.

మహబూబాబాద్ లో డెంగ్యూ నివారణ ర్యాలీ జరిగింది. డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని, ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్ పేర్కొన్నారు.

**పీటీసీలు, రాజన్న సిరిసిల్ల్, హైదరాబాద్, సంగారెడ్డి, మహబూబాబాద్**

------------------------------

**జనగణన మెదక్ జిల్లా....**

మెదక్ జిల్లాలో జనగణన 2027లో భాగంగా ,గృహ జాబితా కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జనగణనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. రామాయంపేట మండలం అక్కన్నపేట్ గ్రామంలో జనగణన ఇండ్ల లెక్కింపు కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.......

**బైట్.. కలెక్టర్ ప్రతిమ సింగ్**

**పిటిసి - మెదక్**

-----------------------

**పంట కొనుగోళ్లు**

రాష్ట్రంలో రైతాంగం పండించిన వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఆరోపించారు.

**PTC - khammam**

-----------------------------------